'జగనన్న సురక్ష' పేదలకు రక్ష

మాజీ నన్నే బోయిన రవికుమార్ యాదవ్

విశాలాంధ్ర-అర్ధవీడు : జగనన్న సురక్ష పథకం లబ్దిదారులకు వర మని అర్ధవీడు మండల మాజీ ఎంపిపి నన్నే బోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా మండలంలోని యాచవరం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేరిన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజలకు మేలు చేసేందుకు జగనన్నా సురక్షా కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని ప్రతీ సచివాలయం పరధిలోని వలంటీర్‌లు తమకు కేటాయించిన కుటుంబాలను సందర్శించి వారికి కావలసిన ధ్రువపత్రాలను తెలుసుకొని వెంటనే వారికీ అందించడమే ఈ సురక్ష ముఖ్య ఉద్దేశమని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జగదీష్,తహసీల్దార్ ఉమారాణి, జె ఎస్ సి కన్వీనర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పీడీసీసీ బ్యాంక్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రకాశం జిల్లా పిడిసీసీ బ్యాంక్ చైర్మన్‌గా నియమితులైన మాజీ జడ్పీటీసీ వై.యం ప్రసాద్‌రెడ్డీ (బన్నీ)ని కనిగిరి పట్టణంలోని వారి స్వగృహం నందు హనుమంతుని పాడు మండల ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జగదాభి కొండమ రాజు,కత్తి తిరుపాలు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రకు తరలిరండి

గంటా శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నేడు యువగళం పాదయాత్ర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలందరూ యువ గళం రథసారధి లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికేందుకు మండల ప్రజలందరూ రావాలని గంటా శ్రీనివాసులురెడ్డి రైల్వే కాంట్రాక్టర్(బెంగళూరు) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి పాదయాత్ర ప్రారంభమై రాత్రి 10 గంటలకు శంఖవరం సమీపంలో ఏర్పాటు చేసిన బసవద్దకు లోకేష్ చేరుకుంటారని అలానే కనిగిరి పట్టణంలోని నేడు యువగళం పాదయాత్ర కొనసాగుతుంది కాబట్టి మండలంలోని 23పంచాయతీల పరిధిలోని 40 గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గంటా శ్రీని వాసరెడ్డి రైల్వే కాంట్రాక్టర్ (బెంగళూరు) ఆకాంక్షించారు.

ఎస్సీసెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నేడు యువగళం పాదయాత్ర సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కనిగిరి నియోజకవర్గ ప్రజలు, హనుమం తునిపాడు మండల ప్రజలందరూ యువ గళం రథసారధి లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికేందుకు మండల ప్రజలందరూ రావాలని కనిగిరి నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య పిలుపునిచ్చారు. బలసాని కోటయ్య మాట్లాడుతూ బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుండి పాదయాత్ర ప్రారంభమై రాత్రి 10 గంటలకు శంఖవరం సమీపంలో ఏర్పాటు చేసిన బసవద్దకు లోకేష్ చేరు కుంటారని మండలంలోని 23 పంచాయతీల పరిధిలోని 40 గ్రామాల ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య ఆకాంక్షించారు.

కనిగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్
- జాబ్ క్యాలెండర్ అని జగన్ ప్రభుత్వం నిరుద్యోగులకు మోసం
- ఉద్యోగాలు లేక ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్న యువత
- సాగు, తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజల ఆవేదన
- ఫీజు రీయంబర్స్మెంట్ రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థిని శ్రావణి గగ్గోలు
- బత్తాయి రైతుకు ధర లేక ప్రభుత్వం ఆదుకోవడం లేదని ఆవేదన
- జగన్ పాలనలో కాంట్రాక్టులు పనులు చేసిన బిల్లులు ఇవ్వకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నాం
- కనిగిరి నియోజకవర్గంలోని సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లిన 'ఉగ్ర'

మాట్లాడుతున్న నారా లోకేష్

హాజరైన రైతులు, కార్మికులు

విశాలాంధ్ర-కనిగిరి,పీసీపల్లి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కనిగిరిని సస్యశ్యామలం చేస్తామని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాదయాత్రలో భాగంగా పెద అలవలపాడులో కనిగిరి తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలోని వలస కార్మికులతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, వలసరైతులు వ్యాపారస్తులు, ప్రజలు నారా లోకేష్ తో నేరుగా మాట్లాడారు. పిసిపల్లి మండలం తలకొండపాడు గ్రామానికి చెందిన కూరపాటి లక్ష్మీనారాయణ సాగు తాగునీరు లేక పక్క రాష్ట్రానికి వెళ్లి వ్యవసాయం చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేయటంతో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కృష్ణా జలాలను గ్రామాలకు సరఫరా చేస్తామన్నారు. తాగునీటికి ఫ్లోరిన్ లేకుండా వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కనిగిరి మండలం వెంకటేశ్వరపురం గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రావణి ఫీజు రియంబర్స్మెంట్ రావటం లేదని డబ్బులు కట్టి కాలేజీలో చదివే స్తోమత లేదని ఆవేదన వ్యక్తం చేసింది. పోతవరం గ్రామానికి చెందిన రావి వెంకటేశ్వర్లు నీరు చుట్టు పథకం కింద టిడిపి ప్రభుత్వం పనులు చేశామని కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బిల్లులు ఆపేసారని లోకేష్ కు తెలియజేశారు. నారా లోకేష్ మాట్లాడుతూ కనిగిరిలో వలసలు ఆపడానికి ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తామని, పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. సాగు, తాగు నీరు అందించి వలసలు నివారించేందుకు ప్రణాళిక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరదాలు కట్టుకొని తిరగాలి అనే కోరిక నాకు లేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకాశం జిల్లా కి పరిశ్రమలు తీసుకొస్తామన్నారు. అభివృద్ధి, సంక్షేమం సైకిల్‌కి రెండు చక్రాలు. సైకో పాలన పోతేనే రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించి కనిగిరిని స్యశ్యామలం చేయడమే నా లక్ష్యమన్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో మంత్రాలయంలో చిన్న వ్యాన్ లో తెలంగాణ రాష్ట్రంలో పనులు కోసం వెళ్తున్న వలస కూలీల కష్టాలు నేరుగా చూశానన్నారు. చిన్న పిల్లలతో వారంతా వలసలు వెళ్ళడం చూసి బాధ కలిగించిందన్నారు. కనిగిరి నియోజకవర్గంలో వలసలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఏ రాష్ట్రానికి వెళ్లిన ఏ జిల్లాకి వెళ్లిన కనిగిరి వాళ్లు ఉంటారన్నారు. నియోజకవర్గంలో 20 నుండి 30 శాతం మంది ప్రజలు పనుల కోసం ఇతర ప్రాంతాలు, పక్క రాష్ట్రాలకు వలసలకు వెళు తున్నారని అన్నారు. ఫ్లోరైడ్ సమస్య వలన అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడం జరుగుతుందని తెలియజేశారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించాం. ప్రకాశం జిల్లా కి ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ ఇండస్ట్రీ తీసుకొస్తే జగన్ దాన్ని సైతం తరిమేసాడని అన్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు కల్పించి ప్రతి ఏడాది నోటిఫికేషన్ విడుదల చేస్తామని పెండింగ్ పోస్టులు అన్ని భర్తీ చేసి స్వయం ఉపాధికి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. జగన్ అనేక హామీలు ఇచ్చి మోసం చేశాడని 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు 6,500 కానిస్టేబుల్ పోస్టులు డిఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి నిరుద్యోగులను జగన్ మోసం చేశాడన్నాడు.

నారా లోకేష్ గ్రామస్తుల వినతి

పాదయాత్రలో అనంతపురంలోని కియా అనుబంధ సంస్థలో పనిచేస్తున్న పద్మావతి నన్ను కలిసినప్పుడు నాకు ఎంతో ఆనందం కలిగిందని గతంలో ఇంట్లో ఉండి ఇళ్లు చూసుకునే దానిని ఇప్పుడు నా జీతం రూ. 30 వేలు అని చెప్పడంతో సంతోషం కలిగిందన్నారు. అనంతరం చింతలపాలెం గ్రామస్తులతో మాట మంతి నిర్వహించారు. మండలంలోని రామాపురం, గుదేవారిపాలెం గ్రామస్తులతో మాట్లాడారు వారి సమస్యలను స్వయంగా విని వారి బాధలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కనిగిరి మండలంలోని అజీస్ పురం గ్రామానికి చేరే సరికి పాదయాత్ర 2100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దారి పొడవున ప్రజల సమస్యల వింటూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని లోని చింతలపాలెం గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన బస కేంద్రం వద్దకు చేరుకున్నారు.

సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని హనుమంతపురం సచివాలయం నుండి పొదిలి మండలానికి ట్రాన్స్ఫర్ అయినటువంటి పంచాయతీ సెక్రెటరీ గొంగటి డేవిడ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివన్నారాయణను బుధవారం మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డిలు కలసి ఘనంగా శాలవాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, వెంకట కాశయ్య, కృష్ణ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బాలినేని నివాసంలో దారపనేని మిత్ర బృందం

విశాలాంధ్ర-పామూరు : మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీని వాసులురెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకున్నారు. కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ మిత్రబృందం ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ అయినా బత్తుని ఘన శ్యామ్, ప్రకాశం జిల్లా కాపు సంఘం నాయకులు వరద నాగేశ్వరరావు, టి.కాశి స్వామి, ఒంగోలు కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు షేక్ షాకత్ బుధవారం హైదరాబాద్ లోని బాలినేని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంగోలులో జరుగుతున్న రాజకీయ పరిణామా లపై ప్రము ఖమైన నాయకులతో చర్చిస్తానని, పార్టీ బలో పేతానికి తగు చర్యలు తీసుకునే విధంగా చర్యలు గైకొ ంటానని బాలినేని తెలిపారని దారపనేని మిత్రబృందం పేర్కొన్నారు.

'ఈ- పంట' నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలో ప్రతి గ్రామంలో ఈ పంట నమోదు కార్యక్రమం నిర్వహిస్తారని స్థానిక మండల వ్యవసాయాధికారి రాజశ్రీ తెలిపారు. పంట వేసిన ప్రతీ రైతు వారి పొలంలో ఉండి ఫోటో తీయించుకొని పంట నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. పంట నమోదుకు కావాల్సిన, సవరణలు ఉన్నా, పంట నమోదుకు సంబంధించిన వివరాలను20 రోజులకీ ఒకసారి జాబితాను రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శిస్తారన్నారు. పంట వేసిన ప్రతీ రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. తెలియజేయడమైనది. మంగళ వారం రాజుపాలెం, సూరవారిపల్లి, రెడ్డిచెర్ల, అల్లినగరం గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి రాజశ్రీ,, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ ఉజ్వల పేర్కొన్నారు. బుధవారం స్వేచ్ఛ సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత సింగరాయకొండ పంచాయితీ పరిధిలో బాల్ రెడ్డి నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఉజ్వల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారంతో పాటుగా క్రమశిక్షణతో కూడిన విద్య ఒక వ్యక్తిని పరిపూర్ణమైన వ్యక్తిగా తయారు చేస్తుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారులు బి శివన్నారాయణ ఆవుల శ్రీనివాసులు విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు మరియు ఆరోగ్య సిద్దిగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, పూర్ణచంద్రరావు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సేవా చాటబుల్ ట్రస్ట్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో ఒంగోలుకు చెందిన బి ఆంజనేయులు ఆర్థిక సహకారంతో పాఠశాలలోని విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు అచ్యుత చెంచు సుబ్బారావు, డాక్టర్ దిలీందర్ కుమార్, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'ఈ-పంట'పై అవగాహన

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలంలోని తంబళ్లపల్లి రైతు భరోసా కేంద్రం పరిధిలో వ్యవసాయ అధికారులు ఈ-పంట నమోదులో పాల్గొని రైతులకు ఈ-పంట మీద మరింత అవగాహన సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - పంట నమోదులో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చింది అని తెలిపారు. ఇందులో తొలిసారిగా జియో ఫెన్సింగ్ ఫీచర్‌ని అమలు చేయడం జరిగింది. వెబ్ ల్యాండ్,సిసిఆర్సి డేటా ఆధారంగా రైతులు సమాచారం పక్కాగా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని రైతులకు తెలియజేశారు. ఎటువంటి సాంకేతిక సమస్యకు తావు లేకుండా ఈ పంట నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. విజయ భాస్కర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి గిద్దలూరు ఈ పంట వలన సున్నా వడ్డీ,పంట రుణాలతో పాటు పంట నష్టపరిహారము, పంటల బీమా, పంటల కొనుగోలుకు ఈ పంట నమోదు ప్రామాణికం కావడంతో చిన్నపాటి లోపాలకు ఆస్కారం లేకుండా ఈ పంట నమోదు చేయాలని రైతు భరోసా సిబ్బందికి తెలియజేశారు. ఈ పంట నమోదు కార్యక్రమానికి రైతు సోదరులు కూడా రైతు భరోసా సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి మరియు రైతులు పాల్గొన్నారు.

లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏ.కొనకనమిట్ల ఎస్సై, కానిస్టేబుల్

విశాలాంధ్ర - కొనకనమిట్ల : 45000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డఎస్సై కే దీపిక కానిస్టేబుల్ నరసింహులు ఈ సంఘటన బుధవారం మండల కేంద్రమైన కొనకనిమెట్ల పోలీస్ స్టేషన్లో చోటు చేసుకుంది అవినీతి నిరోధక శాఖ డిఎస్పి బి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు మే నెలలోకాట్రగుంట గ్రామానికి చెందిన చెన్నయ్యఆయన భార్య అంజనీల గొడవపడి అంజని బంధువులు చెన్నైపై కేసు పెట్టారు దీంతో చెన్నయ్యపై పోలీసులు కేసునమోదు చేశారు దొరకకపోవడంతో వారి పెదనాయన కుమారుడు గొట్టిముక్కల నరసింహులు జల్ది మాచర్ల జల్ది చెన్నకేశవులపైకూడా 305 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు ఈ కేసు విషయమై గ్రామంలో పంచాయతీ చేసి విచారించగా పంచాయతీ పెద్దలు ఆ కేసుతో ఆ ముగ్గురికి ఏమి సంబంధం లేదని తేల్చి తెలిపారు. అయినా ఎస్సై వినకుండా వారి ముగ్గురు పేర్లను ఎఫ్ఐఆర్ నుంచి తొలగించాలంటే 65 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు దీంతో అంత ఇచ్చుకోలేము అమ్మ 45000 ఇస్తామని ఎస్ఐకి చెప్పి అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించారు బుధవారం డబ్బులు తీసుకొని స్టేషన్లో ఇవ్వబోగా కానిస్టేబుల్ నరసింహులు చేతికి ఇవ్వమని ఎస్ఐ చెప్పారు. ఈ లోపలనే అవినీతి నిరోధక శాఖ డిఎస్పి బి శ్రీనివాసులు అధికారులు రెడ్ హ్యాండెడ్ ఎస్సై దీపికను కానిస్టేబుల్ నరసింహలను పట్టుకొని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసి నెల్లూరు జైలుకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ ఇన్స్పెక్టర్ శ్రీను ఎన్ఎస్ఎస్ అపర్ణ టీవీ శ్రీనివాసులు సిహెచ్ శేషు, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు

రైతు పక్షపాతి సీఎం జగన్

విశాలాంధ్ర-పామూరు : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీ నరసాపురం పంచాయతీ పరిధిలోని రేగిచెట్లపల్లి గ్రామంలో పశు వైద్యశాలను సర్పంచ్ మన్నేపల్లి విజయ్ శేఖర్ ప్రారంభి ంచారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ పశు పోషకులు పశు వైద్యశాలను సద్వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని సుంకేసుల గ్రామ సచివాలయంలో సర్పంచి గుడ్డెపోగు రమేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ నాసర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సకాలంలో లభించక ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. సర్పంచి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నేరుగా ప్రజలకు అందేలా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూతపాటి అబ్రవతి,పంచాయతీ కార్యదర్శి ఆర్.పెద్దిరాజు,టీమ్ నెంబర్ వి.సుగంధర్, విఆర్ఓ కె.బేబీ, వార్డు నెంబర్లు మండ్లా పెద్ద గాలిం,పందీటి నాగయ్య,కటారి చిన్న కొండయ్య, భూతపాటి చెన్నమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ సానికోమ్ము మల్లారెడ్డి, వైసీపీ నాయకులు ఆవుల చంద్రశేఖర్ రెడ్డి,ఏర్వ సహదేవుడు పాల్గొన్నారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా క్రిష్టంశెట్టిపల్లి వాసి

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలం క్రిష్టం శెట్టిపల్లి గ్రామానికి చెందిన బొల్లు వెంకట ప్రతాప్ నాయుడు గిద్దలూరు నియోజకవర్గ కాపు జేఏసీ కన్వీనర్‌గా నియమితుల య్యారు. ఆయన నియా మకాన్ని ఆంధ్ర రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాస్ నాయుడు ధ్రువీకరించారు. వెంకట ప్రతాప్ నాయుడు నియోజకవర్గ కన్వీనర్‌గా నియమితులు కావడంపై స్థానిక కాపు సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దళితులకు శ్మశాన స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని నరవ గ్రామ పంచాయతీ పరిధిలోని బయనపల్లి దళితులకు స్మశాన స్థలం కేటాయించాలని బుధవారం నరవ గ్రామపంచాయతీ కార్యదర్శి రామ తులసికి, సర్పంచి బండి శ్రీనివాసులుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత ప్రజలు మాట్లాడుతూ బయినపల్లి గ్రామం దళితులకు గతంలో స్మశాన స్థలం సగిలెరు వాగులో కేటాయించారని, సదరు వాగులోని స్మశాన స్థలంలో అంత్య క్రియలు నిర్వహించుటకు అనుకూలమైనటువంటి రహదారులు, స్థలం లేవని, ఖననం చేయుటకు అనుకూలంగా లేకపోవడం వల్ల, అనుకూలమైన స్మశాన స్థలం కేటాయిం చాలని గతంలో అనేకమార్లు అధికారులకు అర్జీ ద్వారా విన్నవించుకున్నాము, అధికారులు సకాలంలో స్పందించ లేదన్నారు, 2023 జనవరి 10వ తేదీ అప్పటి గిద్దలూరు తహాసిల్దార్‌కు విన్నవించు కున్ననూ స్పందించలేదన్నారు. ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 'జగనన్నకు చెబుదాం' అనే కార్యక్రమంలో భాగంగా టోల్ ఫ్రీ నెంబర్ 1902 ఫోన్ చేయగా పిఆర్ఏ 2023622483, తేదీ 2023 జూన్ 22న ఫిర్యాదు రిజిస్టర్ చేసి గిద్దలూరు తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. తహసీల్దార్‌ను దళితులమైన మేము వెళ్లి కలవగా నరవ గ్రామ పంచాయితీ వీఆర్వో, సర్వేయర్, జెడ్పిటిసి మధు, సర్పంచి బండి శ్రీనివాసులు, సర్వేనెంబర్ 66/2లో భూమిని స్మశానంకు కేటాయించడానికి పరిశీలిం చారు, భూమిని దళితులకు స్మశానం కొరకు ఇవ్వటానికి నరవ పంచాయతీ వారు తీర్మానం చేయవలసి ఉన్నదని తహశీల్దారు చెప్పారు, జగనన్న సురక్ష కార్యక్రమంలో జడ్పిటిసి మధు, ఎమ్మెల్యే అన్నా రాంబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి స్మశానం స్థలం దళితులకు వెంటనే కేటాయించ మని ఆదేశాలు ఇచ్చారు. ఇది ఇలా ఉండగా దళితులు నరవ సర్పంచి బండి శ్రీనివాసులకు, పంచాయతీ కార్యదర్శి రామ తులసికి వినతిపత్రం సమర్పించడం జరిగినదని, నరవ గ్రామ పంచాయతీలో సర్వే నెంబరు 66/2లో దళితులకు స్మశానం కొరకు స్థలం కేటాయించాలని, విశాలమైన రహదారులు కేటాయించాలని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్త కుండా 66/2 సర్వే నెంబరు స్మశా నంనకు స్థలం, రస్తాలు కేటాయిస్తూ, గ్రామ పంచాయతీలో తీర్మానం చేయవలెనని సదరు వినతిపత్రంలో దళితుల పేర్కొన్నారనీ, సర్పంచి బండి శ్రీనివాసులు జెడ్పిటిసి మధు పంచాయతీ కార్యదర్శి రామ తులసి పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అర్హులకు లబ్ధి

విశాలాంధ్ర-ముండ్లమూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరు తుందని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో బుధవారం ఆ గ్రామ సర్పంచ్ గొర్రె శ్రీదేవి రాముడు అధ్యక్షతన జగనన్న సురక్ష గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి రుసుము చెల్లించకుండా ఉచితంగా సేవ లు వినియోగించు కోవాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ఆమె అన్నారు. మండల సచివాలయ కన్వీనర్ మేడికొండ జయంతి మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తోం దన్నారు. వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వ సేవలు ఉచితంగా అందిస్తున్నా రని అన్నారు. సర్పంచ్ గొర్రె శ్రీదేవి రాముడు మాట్లాడుతూ ప్రభుత్వం 11 రకాల సర్టిఫికెట్లు అర్హులైన వారికి అందిస్తుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో 19 రోజులు పాటు జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలు నేటితో ముగిశాయి. జూనియర్ అసిస్టెంట్ కే కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ని సర్ప్రైజ్ చేసిన చింతమనేని

క్యూలో నిలబడి సెల్ఫీ అడిగిన చింతమనేని

విశాలాంధ్ర-పీసీపల్లి : దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నారా లోకేష్‌ను సర్ప్రైజ్ చేశారు. పెద అలవలపాడు నైట్ క్యాంప్ వద్ద అభిమానులతో నారా లోకేష్ సెల్ఫీలు దిగుతుండగా ప్రజలతోపాటు క్యూలో నిలబడి నారా లోకేష్ వద్దకు వెళ్లి సెల్ఫీ అడిగారు. చింతమనేని ప్రభాకర్ ను చూసిన నారా లోకేష్ అన్నా మీరు ఎప్పుడు వచ్చారు అంటూ ఆత్మీయంగా పలకరించారు. మీ యాత్రకు సంఘీభావం తెలపటానికి 700 మంది కార్యకర్తలతో ముఖ్య నాయకులతో కలిసి వచ్చానని నారా లోకేష్‌కు దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలియజేశారు.

లోకేష్ బాబుతో మాజీ జడ్పీటీసీ మహాలక్ష్మి

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర కనిగిరి నియోజకవర్గం పీసీ పల్లి మండలం అలవలపాడు చేరుకున్నది. గురువారం మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి సతీమణి మాజీ జెడ్పిటిసి బొల్లా మహాలక్ష్మి లోకేష్ బాబు ను కలిసి సెల్ఫీ దిగారు.

2100 కిలోమీటర్ల మైలురాయిని దాటిన యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - కనిగిరి : నారా లోకేష్ యువగళం పాదయాత్ర బుధవారానికి కనిగిరి మండలం ఆజీస్ పురం గ్రామం 2100 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కనిగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆజీస్ పురం వద్ద శిలాఫలకం ఆవిష్కరించారు. కనిగిరి నియోజకవర్గ ప్రజల కామినేటి కష్టాలు తీర్చేందుకు అవసరమైన సమస్యల ట్యాంకులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే స్వామి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, దామచర్ల జనార్ధన్, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర విజయవంతం

- కొండపి ఎమ్మెల్యే స్వామి

విశాలాంధ్ర - పొన్నలూరు : మండలంగత రెండు రోజులుగా కొండపి నియోజకవర్గం పొన్నలూరు మండలం లో జరిగిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి ధన్యవాదాలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల టీడీపీ నాయకులు చేసిన కృషి ఎనలేనిదన్నారు. నాయ కులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడ్డారని, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్యంగా యువత మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారన్నారు. యువగళం పాదయాత్ర విజయవంతంలో పోలీసులు, మీడియా సహకారం అభినందనీయమన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు తోపాటు అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఆరు నెలలకే పగిలిపోయిన సిమెంట్ రోడ్లు

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పట్టణంలోని గాంధీ నగర్ నందు మున్సిపల్ శాఖ నిర్మించిన సిమెంట్ రోడ్లు ఆరు నెలలకే ఛిద్రమై ఇనుప సువ్వలు బయట పడ్డాయి. గాంధీ నగర్ నందు గల ఒకటో లైన్ మరియు ఆరో లైను గత ఆరు నెలల క్రితం వేసిన సిమెంట్ రోడ్డు పగిలిపోయి స్థానిక ప్రజలు నడవడానికి ఇబ్బంది కరంగా తయా రయ్యాయి. విద్యానికేతన్‌కి వెళ్లే దారిలో ఉన్న కాలువ పైన వేసిన రోడ్లు కలిపే సిమెంట్ రోడ్డు అంచులవరకు విరిగి పోయింది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సిమెంట్ రోడ్లు ఇలా పోవడం ఏంటని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇకనైనా నాణ్యతతో కూడిన సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఓటర్ల జాబితా రూపొందించడానికి చర్యలు

కలెక్టర్ ఏఎస్‌దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడానికి చర్యలు తీసు కుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డి.ఆర్.ఓ. ఆర్. శ్రీలతతో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఈ నెల 21 నుంచి ఆగస్ట్ 21 వరకు బూత్ లెవల్ అధికారులు (బి.ఎల్.ఓ) తో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి గత నెల ఒకటో తేదీ నుంచి ఈ నెల 20వ తేదీ వరకు ఈ.ఆర్.ఓ.లు / ఏ.ఈ.ఆర్.ఓ.లు బి.ఎల్.ఓ., తదితరులకు తగిన అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఇంటింటి సర్వే అనంతరం ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబరు 29 వరకు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ఓటరు గుర్తింపు కార్డులలోని ఫోటోలు, చిరునామాలలో తేడాలను సవరిస్తామన్నారు. అనుబంధ జాబితాలతో కూడిన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా తయారీపై సెప్టెంబరు 30 నుంచి అక్టోబరు 16 వరకు దృష్టి పెడతామన్నారు. అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. డిసెంబరు 26 నాటికి ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని కలెక్టర్ చెప్పారు. పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ కోసం ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్దిష్ట గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగాన్ని సమాయత్తం చేసినట్లు కలెక్ట చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 21 నుంచి జిల్లాలోని మొత్తం 2178 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహిస్తామన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 17 సంవత్సరాలు నిండిన వారిని కూడా భవిష్యత్తు ఓటర్లుగా గుర్తిస్తామని, 18 సంవత్సరాలు నిండిన తరువాత వారిని ఓటర్లుగా చేరుస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రత్యేక మొబైల్ యాప్తో ఇంటింటి సర్వే నిర్వహిస్తామని తెలిపారు. డబుల్ ఎంట్రీ.. చనిపోయిన, వలస వెళ్లిన వారిని గుర్తించి ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను నిబంధనల మేరకు తొలగిస్తామని చెప్పారు. ఇంటి నెంబర్లలో జీరో. అంక్, తదితర లోపాలు లేకుండా మొబైల్ యాప్ ద్వారా వాటిని అప్ డేట్ చేస్తామన్నారు. ఇంటి నెంబర్ల ఆధారంగానే వరుసగా ఓటర్ల జాబితా రూపొందిస్తామని చెప్పారు. కుటుంబ సభ్యులను వేరు చేయకుండా వారికి ఒకేచోట ఓటర్ల జాబితాలో స్థానం కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఓటరుగా ఉన్న వారు ఆధార్ కార్డు, మున్సిపాలిటీ అసెస్మెంట్ నెంబరు, కరెంట్ బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను బి.ఎల్.ఓ.లకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా ఓటరుగా నమోదు కోరుకునే వారు వయస్సు ధృవీకరణ కోసం ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తం ప్రక్రియ పారదర్శకంగా సాగాలన్నారు.

60 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని పియస్ వరం మోతుపల్లి వెదుళ్ళ చెరువు పంచాయతీల నుండి 60 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. బుధవారం నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ ఉగ్ర ఆధ్వర్యంలో లోకేష్ బాబు సమక్షంలో 60 కుటుంబాలు లోకేష్ యువగళం పాదయాత్ర కనిగిరి నియోజకవర్గనికి చేరుకున్నందున ప్రజలు నాయకులలో ఉత్తేజ నింపడంతో విరివిగా పాదయాత్రకు మండలం నుండి బయలుదేరారు టిడిపి చేరిన వారిలో ముక్కు శ్రీనివాసరెడ్డి, మన్నేపల్లి రవి, గాలి సుబ్బారెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి, సంపత్ రాజు అరవచన నాగయ్య, కుర్ర చెంచయ్యతో పాటు అనేకమంది పార్టీలో చేరారు. మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశీరెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ముత్తిరెడ్డి వెంకట రెడ్డి, కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి వెలిగండ్ల నుండి మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు భాస్కర్‌రెడ్డి, చందా బాలకాశిరెడ్డి, కొండు శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, మీనిగ కాశయ్య,కీసర రమణారెడ్డి, తదితరులు భారీగా చెర్లోపల్లి మండలం అలవలపాడు వద్ద ప్రారంభం అవుతున్న పాదయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు.

వ్యవసాయాన్ని, సహజ సంపదలను కాపాడుకుందాం

- రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి సింహాద్రి ఝాన్సీ పిలుపు
- ఘనంగా రైతు కూలీ సంఘం జిల్లా మహాసభలు

విశాలాంధ్ర -ఒంగోలు : రైతు కూలీ సంఘం (ఆం.ప్ర.) ప్రకాశం జిల్లా మహాసభలు ఒంగోలు వేమూరి కళ్యాణ మండపంలో బుధవారం ప్రారంభమయ్యాయని రైతు కూలీ సంఘం (ఆం.ప్ర.) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ శిరిగిరి లలిత కుమారి తెలియజేశారు. ఏఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ డివిఎన్ స్వామి అరుణ పతాకాన్ని ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు.రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ లలిత కుమారి అధ్యక్షత వహించిన ప్రారంభ సభలో ప్రారంభో పన్యాసం చేసిన రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ వర్షాలు లేక సాగునీటి వనరులు లేక రైతులు ఆవేదనలో ఉన్నారని, గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్యలు కొనసాగుతున్నాయనీ, నిత్యావసరాలు, విద్య, వైద్యం అందుబాటులో లేవనీ ఈ సమస్యలకు పరిష్కారం చూపకుండా మతం, కులం పేరుతో పాలకులు జనాన్ని పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. అనంతరం సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ శ్రీ చుండూరి రంగారావు మాట్లాడుతూ సమగ్ర ఉత్పత్తి వ్యయానికి 50 కలిపి మద్దతు ధరను నిర్ణయించాలన్న స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను పాలకులు పక్కన పెట్టారని, రాజ్యాంగాన్నే పక్కన పెట్టి సొంత అజెండాతో పనిచేస్తున్న పాలకులను పక్కనపెడితేనే వ్యవసాయం బ్రతుకుతుందని స్పష్టం చేశారు. తర్వాత ఆచార్య రంగా కిసాన్ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ చుంచు శేషయ్య మాట్లాడుతూ బడ్జెట్లో పంటల బీమాకి వేల కోట్ల రూపాయలు కేటాయించినా ఖర్చు చేయకుండా ప్రకృతి వైపరీత్యాల వల్ల లక్షలు నష్టపోయిన రైతులకు వందల్లో పరిహారం ఇస్తున్నారని తెలియజేశారు. అనంతరం ఏఐఎఫ్‌టియు (న్యూ) రాష్ట్ర నాయకులు కామ్రేడ్ డి.వి.ఎన్.స్వామి మాట్లాడుతూ ప్రభుత్వా నికి 60శాతం ఆదాయాన్ని అందిస్తున్న శ్రామికులలో 90శాతం మంది ఎలాంటి భద్రతా లేని ఉపాధులలో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు లక్షల కోట్లు దోచి పెడుతూ, పేదలకు రేషన్ ఇవ్వడానికి కూడా డబ్బు లేదంటున్నారని విమర్శి ంచారు. కార్మిక కర్షక ఐక్య ఉద్యమాలతోనే మనందరి సమస్యలు పరిష్కారమౌతాయని స్పష్టం చేశారు. ఇంకా ఈ మహాసభలలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఎస్.నాగరాజు, ఓ.పి.డి.ఆర్. జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కత్తి పేరయ్య ప్రసంగించారు.

నిలిచిన టాయ్‌లెట్ల నిర్మాణం

విశాలాంధ్ర-దర్శి : దర్శి ఎంఆర్‌ఓ ఆఫీసు ప్రంగాణంలో కార్యాలయాలకు వివిధ పనులకు వచ్చే ప్రజల కొరకు టాయ్ లెట్ల నిర్మాణం చేపట్టారు. నిర్మాణలు నిలిచి పొయ్యాయి. పోలీసు స్టేషన్, ఏమ్మార్ ట్రెజరిలలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బంధులకు గురౌ వుతు కార్యాలయల సమీపంలోనే మూత్రవిసర్జన చేస్తున్నారు. దుర్గంధం వెదజల్లుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని ప్రజలు అంటున్నారు. నగర పంచాయితీ నుండి 25 సంవత్సరాలకు స్థలాన్ని లీజుకు తీసుకొని టాయ్‌లెట్ల నిర్మాణం చేపట్టినట్లు నగరపంచాయితీ కమిషనర్ మహేవ రారావు తెలిపారు. నిలిచిన నిర్మాణాలపై వివరణ కోరగా కాంట్రాక్టర్‌ని తొలగించి కొత్త టెండరు పిలుస్తామని అయన చెప్పారు. టాయ్ లెట్ల నిర్మాణాలు పూర్తి చేస్తామని అన్నారు.

'జగనన్న సురక్ష'లో సమస్యల పరిష్కారం

- కమిషనర్ మహేశ్వరరావు

విశాలాంధ్ర-దర్శి : దర్శి నగర పంచాయతీ పరిధిలోని ఐదవ సచివాలయంలో జగనన్న సురక్ష నగర పంచాయతీ కమిషనర్ నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎంతో దోహద పడు తుందని ఆయన అన్నారు. 11 రకాల ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

తారు రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించిన ఎంపీపీ

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండలం లోని ఏలూరివారిపాలెం గ్రామం నుండి సంతనూతలపాడు మండలం బోడపాలెం గ్రామం వరకు నూతనం గా నిర్మిస్తున్న తారు రోడ్డు నిర్మాణం పనులను చీమకుర్తి యంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో ఉపయోగిస్తున్న కంకర, తారు నాణ్యతా ప్రమాణాలు గురించి ఏ.ఇ వీరాంజనేయులుని అడిగి తెలుసుకున్నారు. రోడ్డు నిర్మాణం కోసం ఉపయోగించే వాటి నాణ్యత లో ఎక్కడ రాజీపడేది లేదని శ్రీనివాసరావు అన్నారు. ఎంపీపీ శ్రీనివాసరావుతో పాటు వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతులు నష్టపోయిన ప్రతి పంటకు నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దేవండ్ల శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్బీకే ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని చెప్పిన ప్రభుత్వం ఈరోజు దానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. వర్షాధారం మీద ఆధారపడి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ఇచ్చింది. బోర్లకింద వేసిన పంటలకు కూడా నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యేకంగా వర్షాధార పంటలకే నష్టపరిహారం ఇవ్వడం సరైన పద్ధతి కాదని బోర్ల కింద కూడా పంట నష్టపోయిన రైతాంగాన్ని పరిగణలో తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో 80శాతం విస్తీర్ణంలో రైతులు మిర్చి పంట సాగు చేస్తే, పత్తి, కంది, వరి పంటలకే నష్టపరిహారం చెల్లించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు టిసిహెచ్ చెన్నయ్య, కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జి గురునాథం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రతి పేదవాడికి వరం

-ఎంపీపీ కడప లక్ష్మీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని వెల్లుపల్లె సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం ముందంజలో ఉందని అన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే 11 రకాల సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించే మహోత్తర కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీడీఓ హైమవతి , సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బి.ఓబుల రావు, మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలవెంటరెడ్డి , మాజీ ఎంపీటీసీ కైప పుల్లారెడ్డి, రామలింగ స్వామి, వైస్ సర్పంచ్ ఎరువ లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కొర్ర నాగయ్య, రాజక్, పందన బోయిన నాగేంద్ర, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వాలేంటర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం

విశాలాంధ్ర-మార్కాపురం : పశు బీమా పథకంలో గొర్రెలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రె ఖరీదును రూ 6వేల నుండి 10 వేల కు పెంచాలని ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి తోట తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుదవారం స్థానిక పశువర్ధక శాఖ అధికారి ద్వారా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కొంత కాపర్లకు ఉపయోగపడుతున్న వైఎస్ఆర్ పశు నష్టపరిహార పథకాన్ని రద్దు చేయడం జరిగిందని, దానికి సంబంధించి రావాల్సిన పెండింగ్ నిధులు కూడా పూర్తిస్థాయిలో పెంపకం దారులకు జమ కాలేదు అన్నారు. దాని స్థానంలో పశు బీమా పథకం పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే ఇందులో ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఈ కంపెనీలు అనేక టెక్నికల్ కారణాలతో క్లెయిమ్స్ పరిష్కారం చేయలేదని, తద్వారా పెంపకం దారులు ఆర్థికంగా నష్టపోయారని గుర్తు చేశారు. అంతేకాకుండా ఈ పథకంలో గొర్రె ఖరీదును 6 వేలుగా నిర్ణయించారని, గొర్రె ఖరీదు మార్కెట్లో రూ 10 వేలనుండి 15,వేల వరకు పలుకుతున్నదని, అందువలన ప్రభుత్వమే అన్ని గొర్రెలకు ఉచితంగా భీమ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గొర్రెలకు ట్యాగులు సిస్టం ఎత్తివేయాలన్నారు.

సజ్జ సాగుతో రైతులకు అధిక ఆదాయం

రైతులకు ఏవో సూచన

విశాలాంధ్ర-తాళ్లూరు : నేడు రైతులు చిరుధాన్యాలలో ఒకటైన సజ్జ పంట సాగుతో అధిక ఆదాయం పొందగలుగుతున్నారని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. సాధారణంగా మండలంలోని అన్ని గ్రామాల్లో గల నేలల్లో సజ్జ పంట పండడానికి అనుకూలంగా ఉందని ఆయన తెలిపారు. ఒక ఎకరానికి రెండు కేజీల విత్తనాలు సరిపోతాయని వీటితో 15 క్వింటాళ్ల వరకు దిగుబడిన పొందవచ్చని, ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం 50 వేల వరకు ఆదాయాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు. దీని కారణంగా సజ్జ సాగు విస్తరణ దిశగా రైతులు ముందడుగు వేస్తున్నారని ఆయన తెలిపారు. మండలంలోని నాగంబొట్ల వారి పాలెం గ్రామంలో బుధవారం ఆయన పర్యటించి సజ్జ పంట పొలాలను పరిశీలించారు. రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. నేడు 80 రోజుల్లో పండించే సజ్జ విత్తనాలు వ్యాప్తిలోకి వచ్చాయని ఆయన తెలిపారు. సజ్జ కంకి దశలో ఉన్న సమయంలో వాతావరణం ముసురు పట్టి ఉండడం, వర్షపు తుంపర్లు పడడం, వాతావరణం చల్లగా ఉండడం, ఇలాంటి పరిస్థితుల్లో తేనె బంక తెగులు వ్యాపించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు డి శ్రీను పాల్గొన్నారు.

చర్లగిరగలలో 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి మండలం చల్లగిరగల పంచాయతీలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా పేదలకు ఉచితంగా 15 రకాల సేవలను అందించడం అభినందనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్వో పుల్లారావు, సచివాలయం సిబ్బంది, వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ప్రతి ఒక్కరికి వరం

- వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-త్రిపురాంతకం : జగనన్న సురక్ష పదకాన్ని ప్రతి ఒకరికి ఒకవరమని దీనిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వైసిపి నాయకులు అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలోని సచివాలయం1, సచివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష పదకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మీ అధ్యక్షతన ఈఓపిఆర్డి మురళి మోహన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాలకు టీమ్ నిర్వాహకులుగా తసిల్దర్. కిరణ్ ఒక టీమ్,యంపిడిఓ సాంబశివరావు ఒక టీమ్‌ను పర్య వేక్షించారు. ముఖ్య అతిథులుగా పాల్గోన్న యంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఆళ్ళ ఆంజనేయ రెడ్డి,మండల కన్వీనర్ పొలిరెడ్డి వక్తలుగా వ్యవహరించారు. వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష పేదలకు ఒక వరమని అన్నారు. 16 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం ద్వారా అందిస్తుందని అన్నారు. పేదలకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా చేయదానికి ఈ కార్యక్రమం మొదలు పెట్టారని వారు అన్నారు.ఏ ప్రభుత్వం చేయని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన ఘనత ఒక్క జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఒకే సారి రైతులకు,విద్యార్థులకు, బడుగు. బలహీన వర్గాలకు ఇది ఒక చక్కటి అవకాశం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.త్రిపురాంతకం పంచాయితీ పరిధిలో 3 వేలపై చిలుకు కుటుంబాలు వుండగా అన్ని కుటుంబాలకు తమకు అవసరం అయినా పత్రాలు అందించినట్లు గ్రామస్థులు తెలిపారు. తమకు అవసరం అయినా ధృవీకరణ పత్రాలు అందించిన సిబ్బందికి, నాయకులకు ముఖ్య మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తాసిల్దార్ కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 21 నుండి ప్రతి గ్రామంలో జరుగు ఓటర్ల జాబితా పరిశీలన ప్రతి ఒకరు సహకరించారని అన్నారు. ప్రతి గ్రామంలో వున్న బుతులేవల్ అధికారి మీ ఇంటికి వచ్చి మీ ఓటర్ లిస్టులో వున్న మార్పులు గమనించి వాటిని సరిచేస్తారు అని అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఆళ్ళ కృష్ణా రెడ్డి,వైస్ యంపీపీ రిబ్కామ్మ, మల్లకార్జున్,మోహన్ దాస్,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యువగళం..జన బలం

- ఉగ్ర ఆధ్వర్యంలో పాదయాత్రలో పాల్గొన్న వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు
- ఊరువాడ రోడ్లపైకి వచ్చి స్వాగతం
- ఆప్యాయంగా పలకరిస్తూ అభివాదం చేస్తూ ముందుకు సాగిన లోకేష్

టీడీపీ కార్యకర్తలతో పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

నారా లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న తెలుగు మహిళలు

పాదయాత్రలో సందడి చేస్తున్న తెలుగు యువత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర జన ప్రభంజనంలా సాగింది. పెద్ద చెర్లోపల్లి మండలంలోని అలవలపాడు వద్ద ఏర్పాటుచేసిన విడిది ప్రాంతం నుంచి బుధవారం సాయంకాలం నాలుగున్నర గంటలకు నారా లోకేష్ ప్రారంభించారు. తెదేపా కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు, టిడిపి కార్యకర్తలు ఉదయం 11 గంటలకే అక్కడికి చేరుకున్నారు. లోకేష్‌తో 7000 మంది కార్యకర్తలు సెల్ఫీ దిగారు. అనంతరం లోకేష్ పాదయాత్రలో వేలాది మంది టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. తెలుగు వీర మహిళలు మహాశక్తి మినీ మేనిఫెస్టోలోని అంశాలతో ప్లే కార్డులు ,పసుపు చీరలు ధరించి వేల సంఖ్యలో మహిళలు స్వాగతం పలికారు. కేరళ డప్పు వాయిద్యాలతో ప్రజల నీరాజనాలు అందుకుంటూ హారతులు ఇచ్చారు. అడుగులు అడుగు కలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో లోకేష్ ను చూడటానికి పోటీపడ్డారు. పొలాలు వీధిలో నుంచి గ్రామస్తులు యువకులు ఉరుకులు పరుగులు తీశారు. నారా లోకేష్, తెదేపా ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మహిళలు ఆప్యాయంగా పలకరిస్తూ.. అభివాదం చేస్తూ ముందుకు సాగారు. కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల నుంచి భారీ స్థాయిలో తెలుగు యువత ఆధ్వర్యంలో యువకులు పాల్గొని సందడి చేశారు. రోడ్డుకు ఇరువైపులా జనసంద్రంలా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను ,ప్రజలను పలకరిస్తూ సమస్యలు తెలుసుకుంటూ సాగారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.